BHARATH SAMACHAR DIGITAL

14, అక్టోబర్ 2026, బుధవారం భారత్ సమాచార్

ఓటరు లిస్టులో పేరు లేదా? రెండు రోజులే ఛాన్స్: రాగి రాములు



భారత్ సమాచార్, మెదక్ జిల్లా: ఓటరు జాబితాలో పేరు నమోదు కానివారు, వివిధ కారణాలతో ఇప్పటివరకు ఓటరుగా నమోదు చేసుకోలేకపోయినవారు, 18 ఏళ్లు నిండిన యువతకు ఓటరు నమోదుకు మరో అవకాశం లభించిందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు తెలిపారు. మెదక్ జిల్లా రామాయంపేటలో ఆయన అత్యవసర మీడియా సమావేశం నిర్వహించి ఓటరు నమోదు ప్రక్రియపై వివరాలు వెల్లడించారు.

ఫామ్-6 ద్వారా నమోదు చేసుకోవచ్చు

ఎన్నికల సంఘం నిర్ణయం మేరకు 15, 16 తేదీల్లో నిర్వహించే ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాగి రాములు కోరారు. ఇప్పటివరకు ఓటరు జాబితాలో పేరు నమోదు కానివారు, వివిధ కారణాలతో నమోదు చేసుకోలేకపోయినవారు, 18 ఏళ్లు నిండిన యువత ఫామ్-6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన వారు ఫామ్-6ను పూర్తి చేసి తమ పోలింగ్ బూత్ పరిధిలోని BLOలకు అందించాలని సూచించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో ఎంతో కీలకమని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఓటరు నమోదుకు బీజేపీ సహకారం

ఓటరు నమోదు సమయంలో ప్రజలకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే సహాయం చేసేందుకు బీజేపీ శ్రేణులు అందుబాటులో ఉంటాయని రాగి రాములు తెలిపారు. బూత్ స్థాయిలో BLAలు, అసెంబ్లీ స్థాయిలో పార్టీ ప్రతినిధులు, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా పదాధికారులు, రాష్ట్ర నాయకులు, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, పట్టణ అధ్యక్షులతో పాటు సర్పంచులు, ఉపసర్పంచులు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు ప్రజలకు సహకరిస్తారని చెప్పారు.

ప్రత్యేక నమోదు కార్యక్రమంలో భాగంగా అర్హులైన వారికి ఫామ్-6 నింపడంలో అవసరమైన సహాయాన్ని అందించి, ఓటరుగా నమోదు చేసుకునే ప్రక్రియలో తోడ్పడతామని పేర్కొన్నారు.

అర్హులందరూ అవకాశాన్ని వినియోగించుకోవాలి

ఓటరు జాబితాలో పేరు లేని వారు, 18 ఏళ్లు నిండిన యువత ఈ ప్రత్యేక డ్రైవ్‌ను ఉపయోగించుకోవాలని రాగి రాములు విజ్ఞప్తి చేశారు. ఓటు హక్కు పొందేందుకు అర్హత

ఉన్న ప్రతి ఒక్కరూ నిర్లక్ష్యం చేయకుండా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.

© 2026 Bharath Samachar